

- ప్రభుత్వాస్పత్రుల్లో 80 శాతానికి చేరిన ప్రసవాలు
- పేదలపై తగ్గిన ఆర్థిక భారం
- పైలట్ ప్రాజెక్ట్ రూపొందించిన కలెక్టర్ అనురాగ్ జయంతి
- ఆరోగ్య కేంద్రాల్లో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటీవ్‌లు
- తొమ్మిది నెలల్లో జిల్లాలో 4,447 ప్రసవాలు
- ప్రభుత్వాస్పత్రుల్లో 3,138



గర్భిణులతో మాట్లాడుతున్న కలెక్టర్ (ఫైల్)



మిషన్-80 సక్సెస్



వేములవాడ ఆస్పత్రిలో గర్భిణికి సేవలు అందిస్తున్న మాతృసేవ సిబ్బంది(ఫైల్)

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ప్రభుత్వాస్పత్రులు ఉన్నా ప్రైవేటు ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరగడంతో పేదలు ఆర్థికంగా ఇబ్బందుల పడిన సందర్భాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించే దిశగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా కలెక్టర్ అనురాగ్ జయంతి 'మిషన్ 80 పర్సెంట్' పేరుతో పైలట్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. జిల్లా ఆసుపత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగే విధంగా శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం జూలై 1న ప్రారంభించిన 'మిషన్ 80' కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చింది. అనుకున్నట్లుగానే డిసెంబరు చివరికి 80 శాతం వరకు ప్రసవాలు ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగే దశకు చేరుకున్నాయి.

• ప్రత్యేక డ్రెస్ కోడ్...

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచే దిశగా జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో హెల్త్ సూపర్‌వైజర్‌లు పీఆర్వోలకు బాధ్యతలను అప్పగించారు. మెటర్నిటీ ఎగ్జిక్యూటివ్‌లుగా నామకరణం చేశారు. మూడు షిఫ్టులలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. గర్భిణులు ఆసుపత్రికి వచ్చిన తరువాత ఎవరిని కలవాలి? ఎక్కడ వైద్య పరీక్షలు చేయించుకోవాలి? అనే విషయాలు తెలియక ఇబ్బందులు పడుతున్నా పరిస్థితులు ఉండేవి. వాటిని అధిగమించడానికి సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. గర్భిణులు సులభంగా వారిని గుర్తించడంతో అవసరమైన సేవలను అందించి తిరిగి పంపించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఏఎంసీ పరీక్షలకు వచ్చిన సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు గర్భిణులకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తారు. రెండు ఆసుపత్రులతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా గర్భిణులకు సేవలు అందించడంతోపాటు సుఖ ప్రసవానికి అవసరమైన వ్యాయమాలు వంటివి సిబ్బంది దగ్గరుండి చేయించారు. మాతృసేవ పేరుతో గర్భిణులకు సేవలు అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాష్ సర్టిఫికెట్‌లు వచ్చేలా బలోపేతం చేశారు.

మాసం	మొత్తం	ప్రభుత్వాస్పత్రులు	ప్రైవేటు ఆస్పత్రులు
ఏప్రిల్	512	286	226
మే	552	336	216
జూన్	497	314	183
జూలై	496	342	154
ఆగస్టు	512	389	123
సెప్టెంబరు	484	385	99
అక్టోబరు	482	370	112
నవంబరు	489	377	112
డిసెంబరు	423	339	84
మొత్తం	4,447	3,138	1,309

• 80 శాతం పెరిగిన డెలివరీలు

కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గనిర్దేశనంలో గత సంవత్సరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సగటున 50 శాతం మాత్రం జరిగేవి. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో 54 శాతం, జూన్‌లో 63 శాతం, జూలైలో 71 శాతం, ఆగస్టులో 76 శాతం, సెప్టెంబరులో 80 శాతం, అక్టోబరు నవంబరులో 77 శాతం, డిసెంబరులో 80 శాతం ప్రసవాలు జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వంద శాతం ప్రసవాల లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందుకు పోతోంది.

• ప్రత్యేక సౌకర్యాలు

జిల్లాలో ప్రసవాలకు వచ్చే గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, జిల్లా ఏరియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద కల్పించారు. ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు అవసరమైన పరీక్షలతోపాటు వారికి కావాల్సిన మనోధైర్యాన్ని అందిస్తున్నారు.

• ప్రభుత్వాస్పత్రుల్లో అత్యధికం

గత సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో జిల్లాలో 4447 ప్రసవాలు జరగగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 3138, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1309 డెలివరీలు జరిగాయి.

• ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్ క్వాష్ సర్టిఫికేట్‌లు

జిల్లాలో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఏన్‌క్వాష్ సర్టిఫికెట్‌లు వచ్చాయి. రాష్ట్రంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. నేషన్ హెల్త్‌సిస్టమ్ రిసోర్స్ సెంటర్ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు చేరుకుంటే మూడేళ్ల కాలపరిమితితో ఎన్‌క్వాష్ సర్టిఫికెట్ లభిస్తుంది. ఆసుపత్రి అభివృద్ధికి రూ.9 లక్షల నిధులు వస్తాయి. కోనరావుపేట, తంగళ్లపల్లి, బోయినపల్లి, కొదురుపాక, పీఎస్ నగర్ అర్బన్, నేరెళ్ల, విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాష్ గుర్తింపు లభించింది. మరో రెండు లింగన్నపేట, హనుమాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్‌క్వాష్ పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నాయి. ఇంకా జిల్లాలో సిరిసిల్లలోని అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మాత్రమే మిగిలి ఉంది. ఎన్‌క్వాష్ ద్వారా విలువైన వైద్య పరికరాలు, విభాగాలు అందుబాటులోకి తెచ్చుకునే వీలు కలుగుతుంది.

టార్గెట్ సాధించాం

- డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, జిల్లా వైద్యాధికారి



గర్భిణులను, వారి కుటుంబ సభ్యులను చైతన్యం చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించడంతో మిషన్ - 80 టార్గెట్‌ను సాధించాం. కలెక్టర్ అనురాగ్ జయంతి నిరంతర పర్యవేక్షణతో పాటు క్షేత్ర వైద్య సిబ్బంది కృషితో లక్ష్యాన్ని చేరుకున్నాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత డెలివరీలతోపాటు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా పేదలపై ఆర్థికభారాన్ని తగ్గించడంతోపాటు అనారోగ్యం బారిన పడకుండా చూశాం. జిల్లాలో పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏడు ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్వాష్ లభించింది. మరో రెండు ఆరోగ్య కేంద్రాలు పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నాయి. ఎన్‌క్వాష్ ద్వారా వచ్చే నిధులతో పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే వీలు కలుగుతుంది.

రాజన్న సేవలో ప్రముఖులు



ప్రసాదాన్ని అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్

వేములవాడ టౌన్, జనవరి 8: వేములవాడ రాజరాజేశ్వరస్వామిని సోమవారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, అదనపు కలెక్టర్ గౌతమి రాజరాజేశ్వరస్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొని దర్శించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఆలయ సూపరింటెండెంట్ అల్లి శంకర్ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ప్రొటోకాల్ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు, టౌన్ సీఐ కరుణాకర్ ఉన్నారు.

గ్రీవెన్స్ డేతో బాధితులకు సత్వర న్యాయం



ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 8: బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితుల నుంచి 12 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రతీ ఫిర్యాదుపై స్పందిస్తామన్నారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్టప్రకారం నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో? ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తుల, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు.

సిరిసిల్ల మ్యాక్స్ సంఘాలకు ఆర్వీఎం ఆర్డర్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న ఆసాములు

సిరిసిల్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల కేంద్రంలో మ్యాక్స్ సంఘాల పరిధిలోనే ఎక్కువగా మరమగ్గాలు, కార్మికులు ఉన్నారని, ప్రభుత్వం పీసీ ఆర్వీఎం ఆర్డర్లు సిరిసిల్ల మ్యాక్స్ సొసైటీలకు ఇవ్వాలని ఆసాముల సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. సోమవారం సిరిసిల్ల చేనేత జౌళిశాఖ ఏడీకి వినతి పత్రం అందజేశారు. ప్రత్యేకంగా ఆర్డర్లను సిరిసిల్లకు కేటాయించాలని, అదుకోవాలని సిరిసిల్ల చేనేత జౌళి శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణిని కోరారు. ప్రతినిధులు రవీందర్, చంద్రమౌళి, దేవదాస్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న లయన్ మారం కుమార్

వేములవాడ టౌన్, జనవరి 8: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకటో రీజియన్ మీట్‌లో వేములవాడ యన్స్ క్లబ్ అధ్యక్షుడు మారం కుమార్‌కు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు దక్కినట్లు కుమార్ తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సామాజిక కార్యక్రమాలకు ఆరు అ వార్డులు వచ్చినట్లు, క్లబ్ ద్వారా పేదలకు సహాయ పడడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జోన్ చైర్మన్ గడప రఘుపతిరావు, జిల్లా క్యాబినెట్ మెంబర్ గోగికారి శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు కుమార్‌ను అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

రుద్రంగి, జనవరి 8 : కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం రుద్రంగి మండలం బడి తండా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పేట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు చేరవేసేందేకు ఉద్దేశించి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ఎంపీడీవో శంకర్, యూని యాన్ బ్యాంక్ మేనేజర్ బానుతేజ, నాయకులు రామ్‌దాస్ పాల్గొన్నారు.

నేడు శ్రీపాదరావు విగ్రహావిష్కరణ

వీర్నపల్లి, జనవరి 8 : వీర్నపల్లి మండలం సీతారాంనాయక్ తండాలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని మంగళవారం రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పీకర్‌గా చేసిన శ్రీపాదరరావు సేవలను గుర్తిస్తూ స్థానికులు గతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమంలో విగ్రహం ఆవిష్కరించకుండా ఆగిపోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆవిష్కరించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను
సత్వరమే పరిష్కరించాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్‌లు

సిరిసిల్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు సకాలంలో స్పందించాలని, సత్వరమే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఎన్.ఖీమ్యానాయక్ ఆదేశించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకుంటారని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించాలని, పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉంచకూడదని అన్నారు. దరఖాస్తులు తిరస్కరిస్తే అందుకు కారణాలను అర్జీదారుడికి తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మదుసూధన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌పై ఫిర్యాదు

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు, చెక్కులపై ఉపసర్పంచ్ శ్రీకాంత్ సంతకాలు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ, వార్డు సభ్యులు రమేష్, అంజవ్వ, అనిత, హరీష్, అరుణ, కో ఆప్షన్ సభ్యులు శ్రీకాంత్, హమీద్ కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు. గతేడాది మే నుంచి నవంబరు వరకు రూ.3.50 లక్షలు రావాల్సి ఉందని, దీంతోపాటు ఎంబీల ద్వారా రూ.7.50 లక్షలు రావాల్సి ఉన్నాయని ఇబ్బందులకు గురిచేస్తున్న ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

సిరిసిల్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): మిడ్ మానేరు ముంపు గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన ప్రగతి పనులు, పెండింగ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజల జీవనోపాధి కోసం కుటీర, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో ప్రభుత్వం కొలువుదీరిందన్నారు. ప్రజల అకాంక్షల మేరకు తమ ప్రభుత్వం ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చిందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. అరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని సీఎం ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. పంట విత్తే సమయంలోనే నాణ్యమైన వరి వంగడాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ గ్రామంలో ధాన్యం నిల్వలకు ఒక గోదాం ప్రతిపాదన తేవాలన్నారు. ఎంతో ఖర్చు చేసి మిషన్‌భగీరథ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నా ప్రజలు తాగడానికి ఇష్టపడడం లేదన్నారు. గ్రామాల్లో కళాజాతా, వీడియో, డాక్యుమెంటరీల ద్వారా నీటిపై ఉన్న అపోహలను తొలగించాలని అన్నారు. జిల్లాలో మత్స్య మహిళా సహకార సొసైటీలు తక్కువగా ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను మహిళలు పొందలేక పోతున్నారని అన్నారు. ముదిరాజ్‌లు, గంగపుత్రుల్లోని మహిళలను భాగస్వామ్యం చేయాలని, ప్రతీ గ్రామం నుంచి ఒక మహిళా సొసైటీ ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలోని రుద్రంగి, వీర్నపల్లి, బండ లింగంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలకు స్థలాలను గుర్తించాలన్నారు. నర్సరీల్లో కోనోకార్పస్ మొక్కలను పెంచవద్దన్నారు. వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మొక్కలను నాటాలన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని, అయకట్టుకు సాగునీరు అందించేలా చూడాలని అన్నారు. మోత్కురావుపేట - చందుర్తి రోడ్డు సంబంధించిన ప్రతిబంధకాలు తొలగినందున రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. వేములవాడ తిప్పాపూర్‌మూలవాగుపై నిర్మిస్తున్న వంతెనను వేగంగా పూర్తి చేయాలన్నారు. వీర్నపల్లి మండలంలో పోడుభూములకు పట్టాలు ఇచ్చినా బోర్లు వేసుకోకుండా అధికారులు అడ్డుకుంటున్నారని, దానిపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. సనుగుల - వట్టిమల్ల రోడ్డులో లచ్చపేట తండాలో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎర్ర చెరువు, పటేల్ చెరువు రిజర్వాయర్‌గా మార్చి గ్రావిటీ ద్వారా నీటి సరఫరాపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలన్నారు. రైతులకు మేలు జరిగే విధంగా సాగునీరు ఫిబ్రవరిలో కాకుండా జనవరి చివరి వారంలో విడుదల చేయాలన్నారు. వేములవాడ మూలవాగు గుడి చెరువులో మురికి నీరు చేరకుండా మళ్లించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వేములవాడ బుడిగెజంగాల కాలనీకి వరదనీరు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. చందుర్తి మోత్కురావుపేట, మరిమడ్ల - మానాల రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వేములవాడలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్‌లు పూజారి గౌతమి, ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీవోలు అనంద్‌కుమార్, మధుసూదన్, ప్రత్యేక ఉప కలెక్టర్ గంగయ్య, జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం లోపల బైఠాయించిన దరఖాస్తుదారులు



కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న దరఖాస్తుదారులు

గంభీరావుపేట, జనవరి 8 : గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంచాయితీ తీవ్ర స్థాయికి చేరింది. డబుల్ బెడ్ రూం ఇళ్లను అసలైన అర్హులకు ఇవ్వలేదంటూ దరఖాస్తు దారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మూడు నెలలుగా తాము ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. తహసీల్దార్ చాంబర్‌లో బైఠాయించారు. న్యాయం జరిగే వరకు కదలబోమన్నారు. ఉదయం సాయంత్రం వరకు అక్కడే కూర్చున్నారు. మొదట ప్రకటించిన లిస్ట్‌లో ఉన్న పేర్లను తెల్లారే సరికి తొలగించడమేంటని ప్రశ్నించారు. అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు వచ్చాయని, అర్హులకు మొండి చేయి చూపారని ఆరోపించారు. మొత్తం డబుల్ బెడ్ రూం ఇళ్లను రీ సర్వే చేస్తే అసలు విషయం బయటకు వస్తుందన్నారు. ఇళ్లు ఉన్న వారికి, డబ్బులు ఇచ్చిన వారికి డబుల్ బెడ్ ఇళ్లు ఇచ్చారని, ఇళ్లు లేని వారికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రీ సర్వే చేసే వరకు ఇక్కడే ఉంటామని వెల్లడించారు. అనంతరం అక్కడికి చేరుకున్న ఎస్సై మహేష్ ఆందోళకారులను సముదాయించారు. విషయాన్ని తాహసీల్దార్ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు దరఖాస్తుదారులతో తహసీల్దార్ మాట్లాడారు. 15 రోజుల్లో రీ సర్వే చేయిస్తామని, అర్హులకు న్యాయం చేస్తామని తహీల్దార్ భూపతి అర్జీదారులకు హామీ ఇవ్వడంతో శాంతించారు.

'డబుల్ ఇళ్ల' అవకతవకలపై ప్రభుత్వ విప్‌కు ఫిర్యాదు

గంభీరావుపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ ఫిర్యాదు చేశారు. అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివాసం ఉంటున్న అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని హమీద్ కోరారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

తంగళ్లపల్లి, జనవరి 8 : నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు. సోమవారం సాయంత్రం తంగళ్లపల్లి మండలం మండెపల్లి కేసీఆర్‌నగర్‌లో పోలీసులు, ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘీక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ సదన్‌కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌హాజన్





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

పొలం వద్ద విద్యుత్ తీగ అమర్చిన వ్యక్తి అరెస్టు

చందుర్తి, జనవరి 8: పొలం వద్ద విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి ఓ వ్యక్తికి తీవ్రగాయాలు కావడానికి కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ కిరణ్ కుమార్ తెలిపారు. చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చందుర్తి మండలం రామన్నపేటకు చెందిన బెంద్రపు నరసింహారెడ్డి వర్షిణి దంపతులు గత డిసెంబరు 25న వరినాట్లు వేశారు. వరి సరిపోక పోవడంతో అదే గ్రామానికి చెందిన రైతు తిప్పని రాజయ్యను వరి నారు అడిగారు. సదరు రైతు ఇస్తానని చెప్పడంతో నరసింహారెడ్డి వర్షిణి దంపతులు ఇద్దరూ వరి నారు కోసం రాజయ్య పొలం వద్దకు వెళ్లారు. అక్కడ పొలం చుట్టూ అమర్చిన విద్యుత్ తీగలు నరసింహారెడ్డికి తాకడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. కాలుకు గాయం కాగా అక్కడే ఉన్న వర్షిణి పక్క పొలంలో ఉన్న మరో రైతు దేవయ్య వద్దకు పరిగెత్తి జరిగిన విషయం చెప్పింది. వెంటనే దేవయ్య ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరా నిలిపివేశాడు. బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై నరసింహారెడ్డి చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రాజయ్యపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రాజేష్ ఉన్నారు.

నివాసాల మధ్య వైన్స్ వద్దు

● వ్యాపారి ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వెంగల్‌దాస్ అశోక్

సుభాష్‌నగర్, జనవరి 8: నివాసాలు, వస్త్ర దుకాణాల మధ్యలో వైన్స్ ఏర్పాటు చేయవద్దని కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో వెంగల్‌దాస్ అశోక్ అనే వ్యాపారి సోమవారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆయనను పోలీసులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కరీంనగర్‌లోని గాంధీరోడ్డులో వైన్స్‌ను ఏర్పాటు చేయవద్దని వస్త్ర వ్యాపారులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా గాంధీరోడ్డులో వస్త్ర వ్యాపారం చేస్తున్నామని, వాటి మధ్య వైన్స్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో తాము అక్కడ వ్యాపారాలు నిర్వహించలేమని, మహిళా కస్టమర్లు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. దుకాణాల మధ్య వైన్స్ ఏర్పాటు చేయవద్దని గతంలోనూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. దానికి స్పందించిన కలెక్టర్ సబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వైన్స్ నిర్వాహకులు హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి తెచ్చుకుని, షాపు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. దీనిని అడ్డుకోవడంతో వైన్స్‌కు సంబంధించిన వ్యక్తులు తమపై దాడులకు పాల్పడ్డారని వారు ఆరోపించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 23 మందికి జైలు శిక్ష



మాట్లాడుతున్న సీఐ ఉపేందర్

సిరిసిల్ల క్రైం, జనవరి 8: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 23 మందికి జైలుశిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ సోమవారం తీర్పు చెప్పారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 23 మందికి ఒక రోజు జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా, ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా, 23 మందికి రూ.3 వేల జరిమానా విధించారు. అనంతరం సిరిసిల్ల పట్టణ సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజు, ట్రాఫిక్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థిని



విద్యార్థినికి ట్రోఫీ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

చొప్పదండి, జనవరి 8: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు చొప్పదండి జడ్పీ బాలుర పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. ఈ నెల 10న రాజస్థాన్‌లోని బికనీర్ పట్టణంలో జరిగే ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీలకు 9వ తరగతి విద్యార్థిని బుర్ర వైష్ణవి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. గత నెల 23 నుంచి 25 వరకు నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబరిచింది. బుర్ర వైష్ణవి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డిని పలువురు అభినందించారు.

రైస్ మిల్లు నిర్వాహకుడి అరెస్టు

శంకరపట్నం, జనవరి 8: శంకరపట్నం మండలంలోని మొలంగూర్ శివారులో గల పవనసుత ట్రేడర్స్ రైస్ మిల్లు నిర్వాహకుడు ఏనుగుల అనిల్‌ను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొలంగూర్ శివారులోని లలిత ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును పవనసుత ట్రేడర్స్ పేరుతో గత కొంత కాలంగా లీజ్‌కు నిర్వహిస్తున్నాడు. ఈ మిల్లుపై సివిల్ సప్లయ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. గత సీజన్‌లో ప్రభుత్వం 38,893 క్వింటాళ్ల ధాన్యం మిల్లర్‌కు అందజేసింది. అయితే అనిల్ కేవలం 2,893 క్వింటాళ్ల బియ్యాన్ని సీఎంఆర్ ఇవ్వగా, మిగతా 23,504 క్వింటాళ్ల ధాన్యం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఇందుకు 55ఏసీకేల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిర్వాహకుడికి పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. గత అక్టోబరులో పంచనామా నిర్వహించి నోటీసులు ఇచ్చారు. అసలు, వడ్డీ, అదనపు వడ్డీతో కలిపి మొత్తం రూ. 7,18,26,515 జరిమానా విధించి, చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అయినా మిల్లు నిర్వాహకుడు స్పందించకపోవడంతో ఈ నెల 5న సివిల్ సప్లయిా డీఎం రజనీకాంత్ ఫిర్యాదు మేరకు అనిల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

భూకబ్జాను అడ్డుకున్న రైతులు

జగిత్యాలరూరల్, జనవరి 8: జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాబాద్ - చల్‌గల్ గ్రామాల మధ్యలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయానికి వెళ్లే రహదారి భూమిని కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులను హస్నాబాద్ , చల్‌గల్ గ్రామస్థులు సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పురాతన కాలంనుంచి వెంకటేశ్వర ఆలయ రహదారికి కోసం రైతుల వద్ద నుంచి కొంత భూమిని సేకరించి రహదారి ఏర్పాటు చేసుకున్నామని చల్‌గల్, హస్నాబాద్ రైతులు పేర్కొన్నారు. దీనిని కొంతమంది వ్యక్తులు రహదారిని చెరిపివేసి భూకబ్జాకు పాల్పడుతున్నారని హస్నాబాద్ రైతులు ఆరోపించారు.

ఆలయానికి పురాతనకాలం నుంచి ఉన్న రహదారిని యథావిధిగా కొనసాగించాలని, అలాగే భూకబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో హస్నాబాద్ గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

సత్యక్కపల్లెలో చిరుతపులుల కలకలం

● భయందోళనలో గ్రామస్థులు


చిరుత పులివిగా అనుమానిస్తున్న గుర్తులు

మెట్‌పల్లి రూరల్, జనవరి 8: మండలంలోని సత్యక్క పల్లె గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కనిపించిన చిరుతపులి పాదం గుర్తులు సోమవారం కలకలం రేపు తోంది. గ్రామ శివారులోని అటవీ సమీపంలో ఉన్న నీలి చిన్నారెడ్డి అనే రైతు వ్యవసాయ తోటలో చిరుత పులి పాదం గుర్తులుగా భావించి గ్రామస్థులకు సమాచారం అందించాడు. గ్రామంలోని కొందరికి ఇటీవల రెండు రోజుల క్రితం అటవీ ప్రాంతం నుంచి చిరుత తన పిల్లలతో సంచరిస్తూ ఉదయం సమయంలో కనిపించినట్లు, అవి పులులుగా తెలయక ఎవరికి చెప్పలేదని పేర్కొన్నారు. దీంతో గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. డీఆర్‌వో మహ్మద్ హఫీజ్‌ద్దిన్, బీట్ అధికారి శిరాజ్ సంఘటనస్థలాన్ని పరిశీలించారు. ఈ గుర్తులు హైన పాదం అడుగులాగా ఉన్నాయని, చిరుత పులులు కాదని పేర్కొన్నారు. ఏ జంతువు అనేది గుర్తించేందుకు అటవీ పరిసర ప్రాంతంలో పూర్తి నిఘా పెడుతున్నట్లు మహ్మద్ హఫీజోద్దిన్ తెలిపారు.

సౌదీ అరేబియాలో చందుర్తి వాసి మృతి


నాగయ్య (ఫైల్)

చందుర్తి, జనవరి 8: చందుర్తికి చెందిన కైర నాగయ్య 55 అనే వ్యక్తి సౌదీ అరేబియాలో మృతి చెందాడు. నాగయ్య జీవనోపాధి కోసం 30 సంవత్సరాల నుంచి గల్ఫ్ వెళ్లి వస్తున్నాడు. 10 సంవత్సరాల క్రితం సౌదీ అరేబియా వెళ్లిన నాగయ్యకు నాలుగు రోజుల క్రితం పక్షవాతం రావడంతో అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం గుండెపోటు రావడంతో ఆస్పత్రిలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య గంగవ్వ 20 సంవత్సరాల క్రితమే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

భక్తులతో కిక్కిరిసిన వేములవాడ క్షేత్రం


భక్తులతో సందడిగా మారిన రాజన్న ఆలయ ప్రాంగణం


రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్, జనవరి 8: దక్షిణకాశీగా వీరాజిల్లుతున్న రాజన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన సోమవారం కావడంతో భక్తులు, హన్మకొండ, వరంగల్, కరీంనగర్, హుజురాబాద్, హైదరాబాద్, కొరుట్లయ మెట్‌పెల్లి, నిజామాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వేములవాడకు ఆదివారం తరలి వచ్చారు. సోమవారం తెల్లవారు జామున భక్తులు ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించడంతో పాటు ఓం నమఃశివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగాణం మారుమోగిపోయింది. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్‌లో భక్తులు గంటల తరబడి వేచివుండి ఆలయంలోకి ప్రవేశించి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. కోడెటికేట్ క్యూలైన్‌లో వెళ్లిన భక్తులు శ్రీ స్వామి వారి దర్శనం కోసం నాలుగు గంటలు పట్టినట్లు భక్తులు వాపోయారు. రాజన్నకు కోడెను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో కుంకుమపూజల్లో పాల్గోన్న భక్తులు బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని తిరుగుప్రయాణమయ్యారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ నేతృత్వంలో ఏఈవోలు, సూపరిండెంట్ అల్లి శంకర్, అశోక్, సిరిగిరి శ్రీరాములు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

హుజూరాబాద్‌లో సైబర్ మోసం

హుజూరాబాద్, జనవరి 8: హుజూరాబాద్‌లో సైబర్ మోసం జరిగింది. మున్సిపాలిటీలో పనిచేసే వేల్పుల బాబుకు సోమవారం సెల్‌ఫోన్‌కు ఓ లింక్ రావడంతో ఓపెన్ చేశాడు. దీంతో అతని అకౌంట్‌లోని రూ. 18వేలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు మేసేజ్ వచ్చింది. దీంతో హుటాహుటిన బాబు హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు టగ్ ఆఫ్ వార్, టెన్నికాయిట్ జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 8: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల టగ్‌ఆఫ్‌వార్, టెన్నీకాయిట్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పోతన శ్రీనివాస్ తెలిపారు. టగ్ ఆఫ్ వార్ ఎంపిక పోటీలను ఉదయం 9 గంటల నుంచి మానకొండూర్ మండలం జడ్పీహెచ్‌ఎస్ చెంజర్ల పాఠశాలలో నిర్వహించనున్నామని తెలిపారు. టెన్నీకాయిట్ ఎంపిక పోటీలను సప్తగిరికాలనీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉచితాలు వద్దంటూ ఢిల్లీకి సైకిల్ యాత్ర


కరీంనగర్ నుంచి సైకిల్‌పై ఢిల్లీకి బయల్దేరిన బెల్లపు కరుణాకర్

కరీంనగర్ అర్బన్, జనవరి 8: ఉచితాలు వద్దు.. అంటూ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంటకు చెందిన బెల్లపు కరుణాకర్ అనే యువకుడు సైకిల్‌పై ఢిల్లీకి యాత్ర చేపట్టాడు. సోమవారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుంచి హైదరాబాద్ ధర్నా చౌక్ మీదుగా దేశ రాజధాని ఢిల్లీ జంతర్‌మంతర్ వరకు సైకిల్‌పై బయల్దేరాడు. 'అనవసరపు ఉచితాలు వద్దు, ప్రామాణిక ప్రభుత్వ విద్య, వైద్యమే ముద్దు' అంటూ సైకిల్‌కు ఒక బోర్డు ఏర్పాటు చేసుకున్నాడు. ప్రభుత్వాలు చేపడుతున్న ఉచిత పథకాలతో సమాజం చిన్నాభిన్నం అవుతుందని నిరసన వ్యక్తం చేస్తూ సైకిల్‌యాత్ర చేపట్టినట్లు కరుణాకర్ తెలిపారు. సైకిల్‌యాత్రలో దారి పొడుగునా ఉచితాలపై నిరసన వ్యక్తం చేస్తూ తన గళాన్ని వినిపించనున్నట్లు ఆయన తెలిపారు. కరుణాకర్ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నియోజకవర్గం మొత్తం సైకిల్‌పై తిరుగుతూ ప్రచారం నిర్వహించాడు.

డిగ్రీ పరీక్షల్లో 14 మంది డీబార్

గణేశ్‌నగర్,జనవరి 8: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ ఒకటో, మూడో సెమిస్టర్ పరీక్షల్లో సోమవారం 14 మంది విద్యార్థులు డీబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు.

ఒకటో సెమిస్టర్‌లో వాగేశ్వరి డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో-4, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కరీంన గర్‌లో-1, శ్రీశివాని డిగ్రీ కళాశాల సిరిసిల్లలో-1, మూడో సెమిస్టర్‌లో శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ కరీంనగర్‌లో 1, అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కరీంనగర్‌లో-4, ప్రభుత్వం ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ జగిత్యాలలో-2, ప్రభుత్వం డిగ్రీ కళాశాల జమ్మికుంటలో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

ర్యాష్ డ్రైవింగ్‌కు యువకుడి బలి

పెద్దపల్లి రూరల్ , జనవరి 8: ర్యాష్ డ్రైవింగ్‌తో ఓ యువకుడు మృతి చెందిన ఘటన పెద్దపల్లి మండలంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన హారిక పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పరీక్షలు రాసి తన సోదరుడు రాజేష్ (18)తో సాయంత్రం ఇంటికి తిరిగి వెళ్తుండగా అప్పన్నపేట గ్రామానికి చెందిన ఓ యువకుడు ద్విచక్రవాహనంతో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ హారిక, రాజేష్‌ల ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో హారికతో పాటు ఆమె సోదరుడు రాజేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి వారిని పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. రాజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించగా కరీంనగర్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజేశ్ సోమవారం మృతిచెందాడు. హారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్‌ఐ వెంకటేష్ తెలిపారు.

అధిక రక్తస్రావంతో బాలింత మృతి

● వైద్యుల నిర్లక్ష్యంతోనే అని బంధువుల ఆందోళన


మృతి చెందిన చెకుట పద్మ


రోధిస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు

వేములవాడ టౌన్, జనవరి 8: డెలివరీ కోసం ఆసుపత్రిలో చేరిన గర్భిణీకి పాప జన్మించిన కాసేపటికే అధిక రక్తస్రావం కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా మృతి చెందిన సంఘన వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి జీవధార ఆసుపత్రిలో సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన చేకుట పద్మ (30) అనే గర్భిణీ పురిటి నొప్పులతో ఆదివారం నాంపల్లి జీవధార ఆసుపత్రిలో చేరింది. దీంతో పద్మకు సోమవారం ఆపరేషన్ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కాసేపటికే పద్మకు ఓవర్ బ్లీడింగ్ అవుతోందని కరీంనగర్ తరలించాలని వైద్యులు చెప్పడంతో అక్కడికి తరలిస్తుండగానే మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహాన్ని ఆసుపత్రి వద్దకు తీసుకువచ్చి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న టౌన్ సీఐ కరుణాకర్‌తో పాటు రూరల్ సీఐలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న మృతురాలి బంధువులకు, ఆసుపత్రి యాజమాన్యానికి నచ్చజెప్పి ప్రయత్నం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు. మృతదేహాన్ని అక్కడి నుంచి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. ఈ విషయంపై వేములవాడ టౌన్ సీఐ కరుణాకర్‌ను వివరణ కోరగా బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని సంఘటనపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిన్నంటిన కుటుంబ సభ్యుల రోధనలు

పద్మకు పెళ్లి అయినప్పటి నుంచి పిల్లలు కాలేదని, పది సంవత్సరాల తరువాత గర్భం దాల్చితే ఆడబిడ్డకు జన్మనిచ్చి మృతి చెందిందని కుటుంబ సభ్యులు రోధించిన తీరు అక్కడున్న వారిని కంటతడిపెట్టించాయి. ఎంతో వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిందని బంధులు రోదించడంతో ఆసుపత్రి ప్రాంగణంలో విశాదం అములుకున్నది.

నివాస గృహానికి రూ.33వేల కరెంటు బిల్లు

గంభీరావుపేట, జనవరి 8: గంభీరావుపేట మండల కేంద్రంలో నెలసరి కరెంటు బిల్లులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. నెల నెలా క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించే వినియోగదారులకు సైతం వేలల్లో బిల్లులు రావడంతో బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో వరలక్ష్మి అనే మహిళ పేరున ఉన్న విద్యుత్ మీటర్‌పై 33 వేలకు పైగా బిల్లు రావడం చర్చనీయాంశమైంది. అదే విదంగా అనిత పేరు మీద ఉన్న మీటర్‌పై 2 వేలకు పైగా నెలసరి బిల్లు రావడం, ఇలా మామూలు గృహాలకు సైతం వేలల్లో బిల్లులు వస్తున్నాయి.

కంప్యూటర్ల చోరీపై కొనసాగుతున్న విచారణ

● రంగంలోకి క్లూస్ టీం

● సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ


ఎస్ఈ శివకుమార్‌తో మాట్లాడుతున్న ఏసీపీ కరుణాకర్‌రావు

తిమ్మాపూర్, జనవరి8: మండలంలోని మహాత్మానగర్ గ్రామం ఎల్ఎండీ కాలనీలో గల ఇరిగేషన్ శాఖ, ఇరిగేషన్ సర్కిల్-2, డివిజన్ నెం-5 కార్యలయంలో ఆదివారం దొంగతనం జరిగి 4సీపీయులు, 5 మానిటర్లు, రెండు ప్రిటర్లు ఎత్తుకెళ్లిన సంగతి విదితమే. అయితే డివిజన్-5 కార్యాలయంతో పాటుపక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖ సర్కిల్-1 కార్యలయంలో కూడా దొంగతనం చేసేందుకు కార్యాలయానికి వేసిన తాళాలను పగల గొట్టినట్లు సోమవారం కార్యలయానికి వచ్చిన సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు.

చోరీపై అనుమానాలు

ఇరిగేషన్ శాఖ డివిజన్ నెంబరు-5 కార్యలయంలో కంప్యూటర్లు చోరీకి గురి కావడంతో ముఖ్యమైన మానేరు రివర్ ఫ్రంట్, దిగువ మానేరు జలాశయం, ట్యాంకుల ముఖ్యమైన పనుల బిల్లులు, రికార్డులు ఈ కార్యలయంలోనే జరుగుతుండటంతో ఆ డాటా కోసం ఏమైనా దొంగిలించారా, లేదా గుర్తుతెలియని వ్యక్తులు ఈ దొంగతానానికి పాల్పడ్డారా అని పలు కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

సోమవారం ఉదయం కార్యాలయానికి ఉద్యోగులు వచ్చే సమయానికి క్లూస్ టీం ఇన్‌ఛార్జి శ్రీధర్, తిమ్మాపూర్ సిఐ కర్రె స్వామి, ఎల్ఎండి ఎస్సై చేరాలు కలిసి కంప్యూటర్లు దొంగతనం జరిగిన కార్యాలయానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. తనిఖీ చేసి ఆనవాళ్లు, ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. ఎస్‌బి సిఐ సృజన్‌రెడ్డి, ఇంటిలిజెన్స్ సిఐ నరేష్‌రెడ్డి తమ సిబ్బందితో కలిసి వివరాలు సేకరించి, విచారించారు. దొంగతనం జరిగిన కార్యలయంలో ఉన్న ప్రతి ఉద్యోగికి సంబంధిచిన వివరాలు సేకరించారు. ఉద్యోగులను ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వారి ఫింగర్ ప్రింట్‌లను సేకరించారు. కార్యాలయ ఉద్యోగులందరినీ ఒక్కొక్కరిగా విచారించారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

చోరీ జరిగిన కార్యాలయాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు పరిశీలించారు. కంప్యూటర్లలో ఎలాంటి ముఖ్యమైన సమాచారం ఉందనే దానిపై ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్‌తో పాటు ఇతర అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్లలో ఎలాంటి ముఖ్యమైన డాటా లేదని, ఇతర కార్యాలయల్లో కూడా డాటా అందుబాటులో ఉంటుందని, ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు సమాచారం ఇచ్చారు. డివిజన్-5 కార్యలయ అధికారులు కూడా కేవలం 4సీపీయులు, 5 మానిటర్లు, రెండు ప్రిటర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు, డాక్యుమెంట్లు, ఫైల్స్ దొంగతనానికి గురికాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మరో కార్యాలయంలో చోరీకి యత్నం

ఇరిగేషన్ సర్కిల్-1 కార్యాలయం తాళాలు పగల గొట్టేందుకు ప్రయత్నించిన ఆనవాళ్లు కనబడటంతో కార్యలయ ఉద్యోగులను లోనికి వెళ్లనివ్వలేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు, నైట్ వాచ్‌మెన్‌లు లేకపోవడంతో చోరీలు జరుగుతున్నాయని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

విధుల్లో చేరిన ట్రైనీ ఐపీఎస్



ఎస్పీని కలిసిన రాహుల్ రెడ్డి

సిరిసిల్ల క్రైం, జనవరి 8: రాజన్న సిరిసిల్ల జిల్లాలో శిక్షణ నిమిత్తం ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2022ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాహుల్‌రెడ్డిని ఆరునెలల శిక్షణ నిమిత్తం జిల్లాకు కేటాయించారు. బీటెక్ పూర్తిచేసిన రాహుల్‌రెడ్డి సివిల్ సర్వీసెస్ ద్వారా తెలంగాణ క్యాడర్ ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. జిల్లాలో ఆరునెలలపాటు వివిధ విభాగాల్లో శిక్షణ పొందనున్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

సిరిసిల్ల టౌన్, జనవరి 8: విద్యాభివృద్ధిలో ఉపాధ్యయులే కీలకమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం ఆవరణలో టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో - 2024 డైరీ, క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల గైర్హాజర్ శాతం తగ్గే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అగ్రగామిగా నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్‌రెడ్డి, జిల్లా నాయకులు పూరెల్లి రవీందర్, పురం వాసుదేవరావు, మల్లారుపు పురుషోత్తం, విక్కుర్తి అంజయ్య, నూగూరి దేవేందర్, పార్వతి తిరుపతి, బూస రాజేందర్, రామచంద్రం, భాస్కర్, కదిరి శ్రీనివాస్, రాంబాబు, రహ్మాన్ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే సంఘం అభివృద్ధి

ఇల్లంతకుంట, జనవరి 8: సభ్యులు ఐక్యంగా ఉంటనే సంఘం అభివృద్ధి చెందుతుందని జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు అన్నారు. మండలంలోని పొత్తూర్ మున్నూరుకాపు సంఘం భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతీ నెల సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సమస్యలపై చర్చించాలని అన్నారు. సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కదురు శేఖర్‌ను సన్మానించారు. ఈ కారక్రమంలో నాయకులు సిద్దం నర్సయ్య, రాజేశం, మహేందర్, కుమార్, అభిషేక్, రాజు, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

దుబ్బాక వెంకన్న ఆలయానికి గోదా గోష్ఠి బృందం సభ్యులు

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయగోదా గోష్ఠి బృందం సభ్యులు దుబ్బాకలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం తరలి వెళ్లారు. ఆలయం తరఫున ఒడి బియ్యం, ముత్యాల తలంబ్రాలను తీసుకెళ్లి సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ వెంకట్‌రెడ్డి బస్సు సౌకర్యం కల్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్, వైస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

భగవద్గీతపై స్వామి యజ్ఞానంద ప్రవచనాలు

సిరిసిల్ల టౌన్, జనవరి 8: భగవద్గీతాపై చిన్మయ మిషన్ స్వామి యజ్ఞానంద భక్తులకు ప్రవచనాలు చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని హనుమాన్ దేవాలయం ఆవరణలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో భగవద్గీతలోని ఈశ వ్యాసోపనిషత్ అనే ఉపనిషత్‌లోని అహం బ్రహ్మాస్మిపై చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి యజ్ఞానంద ప్రవచనాలు చేశారు. అనంతరం స్వామి యజ్ఞానందను సన్మానించారు. ప్రతీ ఆదివారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సత్సంగంకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సజ్జనం శ్రీనివాస్, గజ్జెలి శ్రీనివాస్ శ్రీపతి కోటేశ్వరి, నల్ల సత్యనారాయణ, మెరుగు మల్లేశం, కోడం నారాయణ, వెంగళ కమలాకర్, జక్కని రమేష్, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ

సిరిసిల్ల టౌన్, జనవరి 8: సిరిసిల్ల పట్టణం భూపతినగర్‌కు చెందిన విద్యార్థులకు సోమవారం హనుమాన్ దేవాలయం ఆవరణలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి శ్యాం నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. స్థానిక భూపతినగర్ హనుమాన్ దేవాలయంలో ప్రతీరోజు స్వామి వారి హనుమాన్ చాలిసాతో పాటు భక్తి పాటలు, భజనలను విద్యార్థులు నిర్వహిస్తున్నారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి శ్యాం 20 మంది విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన


సిరిసిల్ల టౌన్, జనవరి 8: సిరిసిల్ల పట్టణంలోని శ్రీసహస్ర జూనియర్ కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. సోమవారం సిరిసిల్ల పట్టణం సిరిసిల్ల ఫంక్షన్ హాల్‌లో కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ సీఐ ఉపేందర్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీసిద్దిరాల శ్రీనివాస్, డైరెక్టర్లు పెండెం పవన్‌కుమార్, నరేష్‌కుమార్, కుమారస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నియామకం

బోయినపల్లి, జనవరి 8: కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా బోయినిపల్లి మండలం మల్లాపూర్‌కు చెందిన గొరై కిషన్ నియామకమయ్యారు. నియామాక పత్రాన్ని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ దుర్గారెడ్డి, మాన్వాడ సర్పంచ్ రామిడి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సంది సంపత్‌కుమార్ ఉన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా..

- ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యాచరణ



కళాశాల ఆవరణలో చదువుతున్న విద్యార్థులు

ఇల్లంతకుంట, జనవరి 8: మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 130 మంది, ద్వితీయ సంవత్సరంలో 119 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వం ఇంటర్మీడియెట్ పరీక్షలను ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించనున్నట్లు షెడ్యూల్ ప్రకటించింది. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అధ్యాపకులు మార్గాలు అన్వేశించారు. ప్రతీ రోజు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులను చదివిపించడమే కాకుండా ఉపాధ్యాయులు వారితోపాటు ఉండి అనుమానాలు నివృత్తి చేస్తున్నారు. గత సంవత్సరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 60శాతం, ద్వితీయ సంవత్సరంలో 88శాతం సాధించిన ఉత్తీర్ణతా శాతాన్ని అధిగమిస్తామని అధ్యాపకులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

అనుమానాలు నివృత్తి చేసుకుంటున్నాం

- అభినయ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని



ఇంటర్మీడియెట్ పరీక్షలు వచ్చే నెల చివరి వారంలో ప్రారంభంకానున్నాయి. ప్రత్యేక తరగతుల్లో అనుమానాలు నివృత్తి చేసుకుంటున్నాం. అధ్యాపకులు సాయంత్రం వరకు ఉంటున్నారు. సాయంత్రం సమయంలో గ్రామాలకు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో కొంత ఇబ్బంది అవుతోంది. పరీక్షలు ప్రారంభమయ్యేవరకు ప్రత్యేక బస్సులు నడిపించాలి.

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

- రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్, ఇల్లంతకుంట



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతం పెరుగుతుంది. ప్రత్యేక సమయంలో విద్యార్థుల అనుమానాలను అధ్యాపకులు నివృత్తి చేస్తున్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే వరకు దాతలు విద్యార్థులకు అల్పాహారం అందిస్తే బాగుంటుంది.

యూరియా అధిక ధరపై అన్నదాతల ఆందోళన

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలో సహకారం సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేసే యూరియాను అధిక ధరకు విక్రయిస్తున్నారని అన్నదాతలు సోమవారం ఆందోళనకు దిగారు. ఒక్కో బస్తాకు రూ.9 ఎక్కువగా ఎందుకు తీసుకుంటున్నారని సహకార సంఘం సిబ్బందిని నిలదీశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌లో ఒక్కో యూరియా బస్తాను రూ. 267లకు విక్రయిస్తే మీరెందుకు అధికంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఒక్కో బస్తాను రూ. 270కి విక్రయించారు. సహకార సంఘం సిబ్బంది రైతుల నుంచి అధికంగా వసూలు చేస్తోందని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డిని వివరణ కోరగా క్లస్టర్ పరిధిలో రూ.267కు విక్రయిస్తున్నామని, బండలింగంపల్లిలో క్లస్టర్ లేకపోవడంతో రైతుల సౌకర్యార్థం లారీ రవాణా చార్జీల కింద అదనంగా రూ.3 తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రూ. 276 తీసుకుంటున్నామనడం వాస్తవం కాదని వివరించారు.

క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్, జనవరి 8:జిల్లాలో అసంపూర్ణంగా ఉన్న గ్రామీణ క్రీడా ప్రాంగణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు అసంపూర్తిగా కొనసాగుతున్నాయన్నారు. క్రీడా ప్రాంగణాల్లో మిగిలిన పనులను పూర్తి చేయాలని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఫిజికల్ ట్రైనర్స్‌ను కేటాయించాలన్నారు. ఐక్య వేదిక నాయకులు మోహన్‌నాయక్, రమేష్‌నాయక్, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

సెస్‌కు సహకారం అందించేందుకు సిద్ధం



సెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జనవరి 8 : ప్రభుత్వ పరంగా సెస్‌కు కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సెస్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. నూతన పాలకవర్గం పని చేస్తున్నా అవకతవకలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సెస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారుల సంఖ్య పెరిగితే నూతన సబ్‌స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సబ్‌స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, సెస్ ఎండీ రామకృష్ణ, డీఈ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్‌లు రేగులపాటి హరిచరణ్‌రావు, నామాల ఉమా, దేవరాజం, గంగారం, సుధాకర్, కౌన్సిలర్లు అన్నారం ఉమారాణి, మహేష్, సెస్ వినియోగదారుల ప్రతినిధి వెంకట్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలు



పరిశీలిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకు సేవలను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల ఆధునికీకరణతో నిర్మించిన సహకార సంఘం కార్యాలయం, కేడీసీసీ బ్యాంకులను సోమవారం ఆయన సందర్శించారు. అన్నదాతలకు అన్ని సేవలు అందుబాటులో ఉండేలా భవనాన్ని నిర్మించామన్నారు. బ్యాంకు, సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందించేందుకు సంఘం పాటుపడాలని రవీందర్‌రావు అన్నారు. అంతకుముందు స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టంపల్లిలో పయ్యావుల లక్ష్మీ- రాజు దంపతుల కూతురు అనూష వివాహం గంభీరావుపేట మండలం మల్లుపల్లికి చెందిన బొల్లు సత్తయ్య కుమారుడితో జరుగగా ఆయన హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు మల్లేశంయాదవ్, సాగర్, బాల్‌రెడ్డి, బాలకిషన్‌గౌడ్, వెంకటస్వామి, దాసుయాదవ్, స్వామి తదితరులు ఉన్నారు.

కానుకలపై విచారణ చేపట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ

చందుర్తి, జనవరి 8: చందుర్తి మండలం నర్సింగాపూర్‌లోని మోయినికుంట మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు సమర్పిస్తున్న కానుకలను సొంతానికి వాడుకుంటున్న పూజారితోపాటు ఒగ్గు పూజారులపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం కరీంనగర్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. భక్తులు వెండి పట్టి నామాలు, బంగారు నగలు, నగదును, గొర్రె పిల్లలను ఆలయానికి సమర్పించగా వాటిని ఆలయ పూజారితోపాటు ఒగ్గు పూజారులు సొంతానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించిన 20 గుంటల భూమిని విక్రయించారన్నారు. ఆలయంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన హుండీని భక్తులకు కనిపించకుండా చేస్తున్నారని, సొంత హుండీని భక్తుల ముందు పెడుతూ, ఆలయ ఆదాయాన్ని వాడుకుంటున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల్లో రూ.5 లక్షల వరకు ఆలయానికి ఆదాయం రాగా ఆలయంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎడ్ల బండి బొమ్మ బహూకరణ

తంగళ్లపల్లి, జనవరి 8: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుగ్గిళ్ల సంజీవ్ కూతురు గుగ్గిళ్ల హర్షిత పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ఆశీర్వదించారు. తెలంగాణ భవన్‌లో హర్షితకు ఎడ్లబండి బొమ్మను బహూకరించారు. చదువులో రాణించాలని సూచించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

తంగళ్లపల్లి, జనవరి 8: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన కోడి బాబు (35) సోమవారం మృతిచెందాడు. కోడిబాబు డిసెంబరు 31వ తేదీన ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నంబరు ప్లేట్ లేకపోతే కఠిన చర్యలు



నంబరు ప్లేట్లను ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై దిలీప్

వేములవాడ టౌన్, జనవరి 8 : వాహనాలకు నంబర్ ప్లేట్‌లు లేకపోతే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై దిలీప్ హెచ్చరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై దిలీప్ సోమవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబరు ప్లేట్‌లేని వాహనాలను గుర్తించారు. దగ్గరుండి వాహనాలకు నంబర్ ప్లేట్‌లను అమర్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ నంబరు ప్లేట్ లేని వాహనాలను నడపడం చట్టపరంగా నేరమని, వెంటనే నంబరు ప్లేట్‌లను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపైకి వచ్చే వాహనదారులు ధ్రువీకరణపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని సూచించారు.

వడ్డెర కులస్థులను ఆదుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న దేవరాజు, నాయకులు

సిరిసిల్ల టౌన్, జనవరి 8: కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. సోమవారం సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు, జిల్లా, నియోజకవర్గాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ముందుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు, నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వడ్డెరలను అణచివేసిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తమ హక్కులు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందన్నారు. జిల్లాలో గత ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు రెండు ఎకరాల స్థలంతోపాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులను మంజూరు చేసి వడ్డెరలను విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వడ్డెర సంఘానికి రెండు ఎకరాల స్థలం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర హక్కుల పోరట సమితి జిల్లా అధ్యక్షుడు గోశుల రమేష్, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు దండుగుల తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

- గ్రామాల్లో శోభాయాత్ర



అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

ఇల్లంతకుంట, జనవరి 8: ఇల్లంతకుంట, వల్లంపట్ల గ్రామాలలో సోమవారం అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు అక్షింతలతో శోభాయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏగుర్ల శ్రీనివాస్, మామిడి పర్శరాం, రాంకిషన్, బోయిని రంజిత్, అశోక్‌రెడ్డి, తూయుకుంట మోహన్‌రెడ్డి, కొయ్యడ రాజయ్య, సార మల్లేశం, ధనుంజయ్, శ్రీహరి, అంబదాస్, మల్లేశం, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లిలో అయోధ్య రామ మందిర పూజిత అక్షింతలను విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భజన మండలి భక్తులు సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు గట్టు రాజిరెడ్డి, సభ్యులు రాజిరెడ్డి, వెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ టౌన్ : అయోధ్య రాముడి అక్షింతలను రామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు గ్రామాగ్రామానికి అందిస్తున్నారు. ఇందులో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనాయపల్లి గ్రామంలో అక్షింతలు రాలేదని రాస్తారోకో నిర్వహించడంతో ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు గ్రామానికి వెళ్లి అక్షింతలను అందజేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5వ వార్డు, 6వ వార్డులో కౌన్సిలర్‌లు జడల లక్ష్మిశ్రీనివాస్, నీలం కళ్యాణి శేఖర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో శ్రీరాముడి చిత్ర పటంతో శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటికి అక్షింతలు అందజేశారు. సంకెపల్లిలో సర్పంచ్ జింక సునితవేణు ఆధ్వర్యంలో అక్షింతలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ బీరెడ్డి సల్మాన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, పొత్తూరి శ్రీనివాస్, చిలువేరి సత్తయ్య, మేరుగు లక్ష్మణ్, పోచవేని నాగరాజు, గడప కిషోర్, చిలువేరి శ్రీనివాస్, వెల్పుల రాజు, ఈ ర బాలరాజు, జడల అనిల్, సంతోష్, చిర్రం రాజమల్లయ్య, చిర్రం శేఖర్, మెండే దేవయ్య, కోరె రవి, తదితరులు ఉన్నారు.



నాంపల్లిలో శోభాయాత్ర

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న రాములు

సిరిసిల్ల టౌన్, జనవరి 8: అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం)ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికులుగా పని చేస్తూ చాలా మంది జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం వారికి సంబంధించిన బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు డిమాండ్లను కొత్త ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వమే కోడిగుడ్లు సరఫరా చేయాలని, లేని పక్షంలో కోడి గుడ్లు వడ్డించడం సాధ్యం కాదని అన్నారు. రాగి జావాకు ప్రభుత్వం పారితోషికం ఇవ్వడం లేదని, ప్రభుత్వం ఒక్క విద్యార్థికి రెండు రూపాయలు చొప్పున డబ్బులు అందించాలని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు, అల్పాహారం అందించడంతో కార్మికులకు నష్టం వాటిల్లుతుందని, వంట గ్యాస్‌తో పాటు సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను అంగన్‌వాడీ కార్మికుల్లా గుర్తించాలన్నారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలన్నారు. లేని పక్షంలో ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని కలెక్టర్‌కు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మన్, జిల్లా కో కన్వీనర్ నడిగొట్టు లక్ష్మి, నాయకులు జబేదా, రాజవ్వ, సాయిలు, మణెమ్మ, లక్ష్మి, నరసవ్వ, రాజేశ్వరి, సునీత, షైసవ్వ కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ స్టేట్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ స్టేట్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం)ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలలో భవన నిర్మాణ కార్మికులు లబ్ధి పొందడానికి లేబర్ కార్డు ఇస్తున్నట్లు చెప్పారు. ఆధార్ కార్డు ఆధారంగా వేలు ముద్రలు వేసి కార్డు తీసుకొనే నింబంధనలతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఆన్‌లైన్‌లో సైట్ ఓపన్ కాకపోవడం మూలంగా కార్మికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. వేలు ముద్రల విధానాన్ని రద్దు చేసి సంబంధింత అధికారులతో నేరుగా లేబర్ కార్డును జారీ చేసే విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గాజుల పోశెట్టి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, నాయకులు బొల్లి బాబు, రాజన్న, శీలం నర్సయ్య, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు